సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ .బి .ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

తేది: 20/03/2023

**ఇంపీరియల్ నగర సహకార బ్యాంక్ లిమిటెడ్, జలంధర్, పంజాబ్ పై భారతీయ రిజర్వు బ్యాంకు ద్వారా ద్రవ్య జరిమానా విధింపు**

భారతీయ రిజర్వు బ్యాంకు (RBI) మార్చ్ 10, 2023 నాటి ఆదేశం ద్వారా, ఇంపీరియల్ నగర సహకార బ్యాంక్ లిమిటెడ్, జలంధర్, పంజాబ్ (ది బ్యాంక్) పై బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A ల ఉల్లంఘనకు, ₹1.00 లక్ష (రూ. ఒక లక్ష మాత్రమే) జరిమానా విధించింది. ఆర్‌బిఐ జారీ చేసిన ఆదేశాలను పాటించడంలో బ్యాంక్ వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకొంటూ, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 46(4) (i) మరియు సెక్షన్ 56 తో కలిపి, సెక్షన్ 47A (1)(c) లోని అధికారాలను వినియోగించుకొని ఈ జరిమానా విధించబడింది.

ఈ చర్య నియంత్రణ అనుపాలనల లోపాలపై ఆధారపడి తీసుకున్నదే తప్ప, బ్యాంక్ తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా ఉద్దేశించబడలేదు.

**నేపథ్యము**

మార్చి 31, 2021 నాటి ఆర్థిక స్థితి ఆధారంగా బ్యాంక్ యొక్క తనిఖీ నివేదిక/నష్ట భయ అంచనా నివేదిక, మిగతా వాటితో కలిపి, డైరెక్టర్లు మరియు వారి బంధువులకు రుణాలు మరియు అడ్వాన్సుల మంజూరు/పునరుద్ధరణను నిషేధించే బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 లోని సెక్షన్ 56 తో కలిపి, సెక్షన్ 35A లోని ఆదేశాలను బ్యాంక్ పాటించడం లేదని వెల్లడించింది. దీని ఆధారంగా, ఆదేశాలను పాటించనందుకు జరిమానా ఎందుకు విధించకూడదో కారణం చూపాలని కోరుతూ బ్యాంకుకు నోటీసు జారీ చేయబడింది.

బ్యాంక్ యొక్క ప్రత్యుత్తరం లోని అంశాలను పరిగణలోకి తీసుకున్న తరువాత, ఈ విషయంలో బ్యాంకు ద్వారా ఆర్‌బిఐ ఆదేశాల ఉల్లంఘన వాస్తవమని మరియు జరిమానా విధించదగినదిగా, భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**(యోగేష్ దయాల్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2022-2023/1886**